




T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ    గురువారం 26 -06-2025    సంపుటి : 01 సంచిక :197    ఎడిటర్ : పెనుగొండ సతీష్    పేజీలు : 08    వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla





## స్థానిక సంస్థల ఎన్నికలపై

# తొలగిన అనిశ్చితి

- మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి
- రాష్ట్ర ఎన్నికలసంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,జూన్25(ఆకాంక్ష ):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల




మిగతాది 2 లో...

## బోనాల శుభాకాంక్షలు తెలిపిన రేవంత్

### పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచన

**హైదరాబాద్,జూన్ 25(ఆకాంక్ష ):**

బోనాల ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలతో తెలంగాణలో పండుగ వాతావరణం మొదలవుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాఢ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో బోనాల సందడి నెలకొంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని



తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరుకున్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అమ్మవారి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర

మిగతాది 2 లో...

## రైతు భరోసా ఎందుకు సంబరాలు : డీకే అరుణ



**హైదరాబాద్, జూన్25 (ఆకాంక్ష ):**

స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా

మిగతాది 2 లో...

## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం

### అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,జూన్ 25(ఆకాంక్ష ):**

చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## నేటినుంచి నగరంలో

# బోనాల సందడి

### తొలిబోనం గోల్కొండతో ప్రారంభం

### నెలరోజుల పాటు బోనాల జాతర



**హైదరాబాద్,జూన్25(ఆకాంక్ష ):**

నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే,

మిగతాది 2 లో...

# బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్

**సిద్దిపేట,జూన్25(ఆకాంక్ష ):**

బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ...



మిగతాది 2 లో...

## అంగుష్టమాత్రుడితో అపర భగీరథుడికి పోలికా..?

### ఏ బేసిన్ ఎక్కడుందో రేవంత్‌కు తెలుసా..? : నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్,జూన్25 (ఆకాంక్ష ):**

అంగుష్టమాత్రుడితో..అపర భగీరథుడు కేసీఆర్‌కు పోలికా.. అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఏ బేసిన్ ఎక్కడుందో తెలియదు.. దేవాదుల ఎక్కడుందో తెలియదు.. మరి కేసీఆర్ వచ్చి మీకు ఏం చెప్పాలి. తెలంగాణ ప్రాజెక్టులు, కేంద్రం తీరుపై నిండు శాసనసభలో కేసీఆర్ సమూలంగా వివరించారు.. అప్పుడు నీవున్న పార్టీ సభ నుండి పారిపోయిందని ఎద్దేవా చేశారు. మీరు లేవనెత్తే అంశాలకు శాసనసభలో ఉన్న కేటీఆర్, హరీష్ రావు లేదా గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డిలు



సమాధానం ఇస్తారు.. వారు చెప్పే అంశాలకు ప్రజలు కన్విన్స్ అవుతారో లేదో చూద్దాం. మీరు ఎన్ని గంటలు మాట్లాడతారో..

మిగతాది 2 లో...

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

### తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది

### పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి

### యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జూన్25(ఆకాంక్ష ):**

డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా



మిగతాది 2 లో...

# నేటినుంచి నగరంలో బోనాల సందడి

ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

## రైతు భరోసా ఎందుకు సంబరాలు : డీకే అరుణ

పేరుతో సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. బుధవారం నల్లగొండలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. బీజేపీ నేతలతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజని తెలిపారు ఎంపీ డీకే అరుణ. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ చేసిన అరాచకాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆనాడు పేదలపై అరాచకాలు చేశారని.. ఈనాడు సామాజిక న్యాయం అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తన అజెండాను దేశంపై రుద్దేందుకు రాజ్యాంగ సవరణలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రపంచ వ్యాప్తంగా లభిస్తోన్న ఖ్యాతిని చూసి రాహుల్ గాంధీ ఓర్వలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తి ఏంటో పాకిస్థాన్‌కి చూపించామని తెలిపారు. ప్రధానిని విమర్శించే సీఎం రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ గురించి ముందుగా మాట్లాడాలని ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంధ్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం



ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులను పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహరా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖ సలహా దారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి

గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి‘ అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

# అంగుష్టమాత్రుడితో అపర భగీరథుడికి పోలికా..?

దమ్ముంటే వీళ్లకు కూడా అంతే సమయం మైక్ కట్ చేయకుండా ఇవ్వండి అని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ కూలి ఎనిమిది మంది మరణించారు.. వారి శవాలను బయటకు తేలేకపోయారు అయినా మీకు సిగ్గు లేదు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే వాటిని బాగు చేయకుండా కాళేశ్వరం కూలేశ్వరం అని అంటారా కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం అని చెబితే రాష్ట్రంలో బడి పిల్లలకు కూడా అర్థం అయింది కానీ.. రేవంత్ రెడ్డికి అర్థం కాకుంటే మేము ఏం చేస్తాం.. తెలంగాణ ప్రాజెక్టులకు నీటి లభ్యత లేదు అని అనేకమార్లు చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాశాడు.. మరి ఇప్పుడు ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడి నుండి వస్తాయి..? కేంద్రం ఎందుకు వివక్ష చూపుతుంది.. అకారం కోసం ఆంధ్రప్రదేశ్‌కు అనుమతులు ఇస్తారా? పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి హైడ్రాలజీ అనుమతి తప్ప అన్నీ ఉన్నాయి.. పాలమూరు రంగారెడ్డికి నీటి కేటాయింపులు లేవని కేంద్రం డీపీఆర్ వెనక్కు పంపింది.. మరి సీఎం ఏం చేస్తున్నాడు.. అని నిరంజన్ రెడ్డి నిలదీశారు. విభజన చట్టం ప్రకారం కొత్తగా ఏ ప్రాజెక్టు కట్టినా అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనుమతి తీసుకోవాలని చెప్పింది.. కానీ అసలు సమావేశమే ఏర్పాటు చేయకుండా రూ.82 వేల కోట్లతో గోదావరి బనకచర్లకు అనుమతులు ఎందుకు కేంద్రం ఆ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడం వెనక అసలు వ్యవహారం కేంద్రంలో చంద్రబాబు మద్దతు ఇవ్వడమే కారణం కాదా బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం తిరస్కరించాలి.. దానికి ఎలాంటి అనుమతులు కేంద్రం ఇవ్వకూడదు. దానికి ఎలాంటి అనుమతులు వచ్చినా తెలంగాణకు శాశ్వత ప్రమాదం తప్పదు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులను అడ్డుకోవాలి. కేసీఆర్ మీద, కాళేశ్వరం మీద మాట్లాడడం మానేసి బనకచర్ల అనుమతుల మీద కేంద్రంతో పోరాడాలి. ఒక్కసారైనా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని సీఎం, మంత్రులు పూర్తిగా పరిశీలించారా అసలు నీళ్లు ఎలా పారుతాయో వీరికి తెలుసా అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో 90 శాతం పనులు పూర్తయ్యాయి.. కనీసం పది శాతం పనులు పూర్తి చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారు.. పాలమూరు బిడ్డనని చెప్పుకుంటూ ఎందుకు పూర్తి చేయడం లేదు. ఈ ప్రభుత్వం చివరిదశలో నీళ్లిచ్చి కేసీఆర్ పెండింగ్ పెడితే మేము పూర్తి చేశాం అని చెప్పుకునే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రి చనిపోతే దినవారాలకు నీళ్లు లేవని శాసనసభ సాక్షిగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు రికార్డులలో ఉన్నాయి.. ఆ దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీనే.. అప్పుడు రేవంత్ తెలుగుదేశం పార్టీలో ఉన్నాడు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కాంగ్రెస్ పార్టీ నీళ్లు ఇచ్చింది కేవలం 13 వేల ఎకరాలకే.. కేసీఆర్ హయాంలో దానిని 4 లక్షల ఎకరాలకు పైగా సాగునీళ్లు ఇచ్చాం.. కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ.5789 కోట్లు ఖర్చయ్యాయి.. అందులో రూ.4 వేల కోట్లు కేసీఆర్ హయాంలోనే ఖర్చయ్యాయి. పైసలు ఖర్చు చేసిన ప్రతిసారీ కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ అభాండాలు మోపలేదు.. సీఎం స్థానంలో ఉంటూ నిత్యం కేసీఆర్‌ను ఆడిపోసుకోవడం శోచనీయం. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమంలో కేసీఆర్ తనను నిత్యం దూషించిన వారిని కూడా అక్కున చేర్చుకున్నారు.. అది నిజమైన నేతల లక్షణం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# బోనాల శుభాకాంక్షలు తెలిపిన రేవంత్

ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తుల సదుపాయాల కోసం రూ.20 కోట్ల నిధులు విడుదల చేసిందని వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.





# ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

- కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి




**వాషింగ్టన్,జూన్25(ఆకాంక్ష ):** ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

# ములుగు జిల్లా నార్లపూర్‌లో జర్నలిస్ట్‌పై దాడి

## నిందితులపై చర్యలు తీసుకోవాలని ప్రజా ఫ్రంట్ డిమాండ్



**కాటారం (ఆకాంక్ష న్యూస్) :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామంలో జర్నలిస్టుపై జరిగిన దాడి తీవ్ర విమర్శలకు దారి తీసింది. మంగళవారం సాయంత్రం నార్లపూర్‌కు చెందిన జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కలసి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ తీవ్రంగా స్పందించారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తారు. అలాంటి వారిపై దాడులు జరగడం ఖండనీయం. ఏదైనా అభిప్రాయ భేదం ఉంటే చర్చ ద్వారా పరిష్కరించుకోవాలి కానీ దాడులకు దిగడం అసహనానికి నిదర్శనం," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ప్రజా ఫ్రంట్ ఖండిస్తున్నదని స్పష్టం చేసిన పీక కిరణ్, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. తప్పుదారి పట్టిన వారికి గుణపాఠం చెబితేనే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయని ఆయన హెచ్చరించారు. న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టే విధంగా ప్రజా ఫ్రంట్ కార్యాచరణ రూపురేఖలు సిద్ధం చేస్తుందని ఆయన తెలిపారు. జర్నలిస్టుపై దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని పీక కిరణ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# పొత్కపల్లిలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సు




**ఓదెల, పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్):** పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా నాశనం చేస్తుందన్న సందేశాన్ని ఇస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ నేతృత్వంలో "%దీతీఘుస్ ష్ట్రవ ఎష్టుఱఅం శీట ంబఎర్ఘుఅఎవ ఖఎబంవ%" మరియు "%హాఅవ ఝఽ ఎష్ట్రశీఱఎవ ఝఱ ఎష్టుఱఅస్త్రవ ఖ శ్రీఱటవ%" అనే నినాదాలతో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ఫ్లాష్ మాబ్ (నృత్య ప్రదర్శన) నిర్వహించారు. ఈ ప్రదర్శన పొత్కపల్లి సెంటర్లో స్థానికుల దృష్టిని ఆకర్షించింది. అవగాహన సభలో ఎస్సై రమేష్ మాట్లాడుతూ, "డ్రగ్స్ వాడకాన్ని యువత ఫ్యాషన్‌గా తీసుకోవడం ప్రమాదకరం. ఇది భవిష్యత్తును నాశనం చేస్తుంది. మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు, నేరాలకు దారి తీస్తాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువతకు మార్గనిర్దేశం చేయాలి," అని అన్నారు. స్కూళ్లు, కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో హైస్కూల్ అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అనుచరుల అరాచకాలకు అడ్డుకట్ట వేయా

## రామగుండం పోలీస్ కమిషనర్‌కు మాజీ మంత్రుల ఫిర్యాదు

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆయన అనుచరులు చేస్తున్న అక్రమ కార్యకలాపాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను కలిశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య పోలీస్ కమిషనరేట్ కు వెళ్లి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, "మంచిర్యాలలో బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారు. వీరికి అక్కడి పోలీసులు అండగా ఉండటం పట్ల ఆవేదన వ్యక్తమవుతోంది. గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలపైనే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇదొక రాజకీయ వేధింపులకు నిదర్శనం" అని వ్యాఖ్యానించారు. ప్రేమ్ సాగర్ రావు అనుచరులు అక్రమ వసూళ్లు, ల్యాండ్ సెటిల్మెంట్లు, ఇతర దందాలలో పాల్గొంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. "రౌడీయిజాన్ని పెంపొందిస్తూ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ఈ గుంపుపై వెంటనే చర్యలు తీసుకోవాలి. దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని కోరారు. పోలీసు వ్యవస్థ ఒక పార్టీకే అనుకూలంగా పనిచేయడం రాజ్యాంగ సభ్యతకు విరుద్ధమని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

# ఆష్రా ముబారకా మొహర్రం సమ్మేళనం లో పాల్గొనడానికి సయ్యద్నా ముఫాద్దల్ సైపుద్దీన్ చెన్నై నగరానికి చేరిక



**ఆకాంక్ష శేరిలింగంపల్లి :** నగరంలో నిర్వహించే మొహరం సమ్మేళనాలలో పాల్గొనటానికి ప్రపంచవ్యాప్తంగా 43,000 మంది దావూదీ బోహ్రాలు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దావూదీ బోహ్రా ముస్లింల సమాజం 53వ నేత సయ్యద్నా ముఫాద్దల్ సైపుద్దీన్ జూన్ 23న ముంబై నుండీ చెన్నై నగరానికి విచ్చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పెరంబూరు రైల్వే రైల్వే స్టేషన్ వద్ద ప్రభుత్వ ఉన్నతాధికారులు, దావూదీ బోహ్రా కు రాష్ట్ర హిందూ దేవాదాయా శాఖ, చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ ఇంచార్జి మంత్రి పి కే. శేఖర్ బాబు, సీనియర్ సభ్యులందరూ స్వాగతం పలికనట్లు తెలిపారు. స్థానిక దావూదీ బోహ్రా సమాజం ఆహ్వానం మేరకు సయ్యద్నా సైపుద్దీన్, ఆష్రా ముబారకా వచ్చే నెల 2 వ తేదీ నుండీ 10 వ తేదీ వరకు నిర్వహించే %-%వార్షిక ముహర్రం సమ్మేళనంలో పాల్గొనేందుకు విచ్చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తరపున ఈ సమ్మేళనాన్ని నిర్వహించడానికి చెన్నై నగరాన్ని ఎంచుకోవాలని లోక్‌సభలో డీఎంకే ఉప నాయకుడు, ఎంపీ దయానిధి మారన్, సయ్యద్‌కు ప్రత్యేక ఆహ్వానం పంపారు ఈ సందర్భంగా చెన్నైలోని కమ్యూనిటీ ఔట్రీచ్ కోఆర్డినేటర్ అలియాస్గర్ షకీం మాట్లాడుతూ "మేము చాలా అదృష్టవంతులుగా భావిస్తున్నామని, ఈ సంవత్సరం మా నగరంలో ఆష్రా ముబారకా సమ్మేళనాలను నిర్వహించాలన్న మా ఆహ్వానాన్ని ఆయన అంగీకరించినందుకు సంతోషిస్తున్నామని తెలిపారు.

# ఎమర్జెన్సీ..విదించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ పార్టీ

## భారత్ సురక్షా సమితి రాష్ట్ర అధ్యక్షులు సి అశోక్ కుమార్ యాదవ్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం, ఎమర్జెన్సీ.. విదించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ పార్టీ అని భారత్ సురక్షా సమితి రాష్ట్ర అధ్యక్షులు సి అశోక్ కుమార్ యాదవ్ విమర్శించారు. ఈరోజు ఎమర్జెన్సీ.. విదించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా యావత్తు దేశంలో ప్రభుత్వ నిరంకుశ పాలన వ్యతిరేకంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆ కార్యక్రమం సందర్భంగా హైదరాబాద్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేసారు. . ఈరోజు 50 సంవత్సరాలు కిందట 1975 జూన్ 25 నాడు రాత్రి 12 గంటలకు ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించింది ప్రకటించిన తర్వాత అన్ని రాజకీయ నాయకులకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని నిషేధించడం జరిగింది . ఆనాటి రాజకీయ నాయకులలో అటల్ బిహారీ వాజ్పేయి లాల్ కృష్ణ అద్వానీ మురళీ మనోజ్ చేసి నాన్న ఈ దేశం నానాజీ దేశముఖ్ జార్జ్ ఫర్ నాన్ ఇస్ మధులిమియే మొరార్జీ దేశాయి చౌదరి చరణ్ సింగ్ రాజనారాయణ ఇంకా కొన్ని రాజకీయ పార్టీ నాయకులకు అరెస్టు చేయడం జరిగింది అరెస్టు అనంతరం లక్షణాదిమంది కార్యకర్తలు అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సి అశోక్ కుమార్ యాదవ్ ,నగర అధ్యక్షులు ఠాకూర్ యమన్సింగ్, నగర కార్యవర్గము జైలుకెళ్ళిన కార్యకర్తలకు ముదిరాజ్ సంఘం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు రమాదేవి , లక్ష్మీ, వీరికి ఘనగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జ్యోతి బాల ప్రసాద్ , నరసింహారావు ,రమేష్ , కేశవ్ ఉదయ్ కృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో గాడి తప్పుతున్న పరిపాలన

## సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్న సూపర్వైజర్ కు రాజకీయ అండదండలు....

## కష్టపడి పని చేసే వారిని తొలగిస్తూ ఖద్దరు చొక్కా అనుచరులకు ఉద్యోగాలు

## కాంట్రాక్టు సూపర్‌వైజర్ వేధింపులపై నర్సింగ్ సిబ్బంది ఆందోళన....




**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్)** గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిపాలన గాడితప్పిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది పై కాంట్రాక్టు సూపర్‌వైజర్ వేధింపులకు పాల్పడుతున్నాడని "ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ" అధ్యక్షుడు మద్దెల దినేష్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రాజకీయ జోక్యంతో సూపర్‌వైజర్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ సిబ్బందితో పాటు కాంట్రాక్టు సిబ్బందిని మానసికంగా వేధిస్తున్నాడని దినేష్ ఆరోపించారు. ఈ సూపర్‌వైజర్‌పై నర్సింగ్ సిబ్బంది ఫిర్యాదు చేసినప్పటికీ, ఆసుపత్రి సూపరిండెంట్ స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఇక ఆ సూపర్‌వైజర్‌కు ఆర్ఎంఓ స్థాయి అధికారి నుంచి పూర్తి మద్దతు లభించడాన్ని దినేష్ తప్పుపట్టారు. "ఒక మహిళా సిబ్బందిని వేధిస్తున్న సూపర్‌వైజర్‌కు ఆర్ఎంఓ ఎందుకు అండగా నిలుస్తున్నారు? ఆయన స్వలాభం ఏమిటి?" అంటూ కూటమైన ప్రశ్నలు సంధించారు. ఇటీవలి రోజులలో కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపులు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఐదుగురు సిబ్బంది తొలగించబడిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆసుపత్రిలో 60 మందికి పైగా ఉద్యోగులను తొలగించే కుట్ర నడుస్తోందని దినేష్ ఆరోపించారు. అసలు కారణాలను విచారించకుండా చిన్న తప్పులపై చర్యలు తీసుకుంటూ, అధికార పార్టీ నేతల అనుచరులను నియమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకోవాలని, వేధింపుల పాలై ఉన్న సూపర్‌వైజర్‌ను వెంటనే తప్పించి మహిళా సూపర్‌వైజర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన మెడికల్ కాలేజీ నేపథ్యంలో ఆసుపత్రిలో బెడ్లు పెరగడంతో శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ వంటి విభాగాల్లో వందకు పైగా ఉద్యోగులను నియమించారని గుర్తు చేశారు. మూడు సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఈ సిబ్బందిని ఇప్పుడే తొలగిస్తే, వారి కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. రామగుండం ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లుతూ, కొత్త సిబ్బందిని నియమించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఉత్తర్వులు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటు ఆసుపత్రుల్లా మారుస్తూ, అనుచరులను నైతికత లేకుండా నియమించే దుష్ప్రవర్తనను ఆపాలని డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలు సిద్ధం చేసుకోవాలి

## అభివృద్ధి పనులకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలి...

## ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** రామగుండంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలు సిద్ధం చేసుకోవాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... రామగుండం నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు, పేదలకు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేందుకు అనువైన భూములను గుర్తించి లెవెలింగ్ చేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో పేదలకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్ల స్థలాల పట్టాలను రెడీ చేయాలని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉర్దూ పాఠశాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నగర పాలక సంస్థ ఈఈ రామన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ చైర్మన్ ను సన్మానించిన నోటరీ అడ్వకేట్ల సంఘం

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్):** రాష్ట్రంలోని నోటరీ అడ్వకేట్ లకు బార్ కౌన్సిల్ అండగా నిలుస్తుందని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గంజి యాదగిరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హై కోర్టులోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్మన్ తోపాటు వైస్ చైర్మన్ కే. సునీల్ గౌడ్, కార్యదర్శి వి.నాగలక్ష్మి లను కలిసారు. కృత్ఞతపుర్వకంగా ముగ్గురిని శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా తానా రాష్ట్ర అధ్యక్షుడు గంజి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ప్రాక్టీస్ చేస్తున్న నాలుగువేల మంది నోటరీ అడ్వకేట్ల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని అన్నారు. కొద్దిరోజుల క్రితం తాము వినతిపత్ర రూపంలో పలు సమస్యలను బార్ కౌన్సిల్ కు సమర్పించడం జరిగిందని అన్నారు. అందుకు సమ్మతించి తమకు న్యాయం చేసిన బార్ కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శిలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. భవిష్యత్తులో కూడా బార్ కౌన్సిల్ తమకు అండగా నిలుస్తుందని ఆశిస్తున్నామని గంజి యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో నోటరీ అడ్వకేట్ల సంఘం గౌరవ అధ్యక్షుడు గోలి దేవేందర్ బాబు, కార్యదర్శి మాయబ్రహ్మ నరసింహ, కోశాధికారి ఏబి.నర్సింగ్ రావు, కార్యవర్గ సభ్యులు కే మురళీధర్, ఎం.ఎం.బేగ్, కే.నరసింహారావు, కుమనన్ బలరాం, ఎం.వెంకటేశ్వర్లు, పి సతీష్, సుదర్శన్ చారి, కే. సత్యనారాయణ పాల్గొన్నారు.



# వైద్యుల్లేని ఆసుపత్రి నడపడం నిబంధనలకు వ్యతిరేఖం...

● గోదావరిఖనిలో ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు ● ఐ మాక్స్ విజన్ కేర్ ఆసుపత్రి మూసివేత ● జనని ఆసుపత్రి రిజిస్ట్రేషన్ రద్దు నోటీసు ● పెద్దపల్లి జిల్లా వైద్య డిఎంహెచ్ఓ డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి...



**గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరుపై ఆందోళన వ్యక్తం చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి బుధవారం రామగుండం మార్కండేయ కాలనీ ప్రాంతంలోని ప్రైవేట్ ఆసుపత్రులపై అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ మాక్స్ విజన్ కేర్ ఆసుపత్రిలో వైద్యుడు లేనిది గమనించిన డీఎంహెచ్ఓ, అక్కడ వెంటనే ఆసుపత్రిని మూసి వేయించారు. వైద్యుల్లేని ఆసుపత్రి నడపడం నిబంధనలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. అదే విధంగా జనని ఆసుపత్రిలో డాక్టర్ కె. స్రవంతి 24 గంటల పాటు అందుబాటులో ఉండాల్సినప్పటికీ, ఆసుపత్రిలో లేరని సిబ్బంది వెల్లడించారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులు, ఇతర సిబ్బందికి తగిన విద్యార్హతలు లేవని పేర్కొన్నారు. సెల్లార్‌లోనే ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డులు నడుపుతూ, అనారోగ్యకర వాతావరణాన్ని కల్పిస్తున్నారని వెల్లడించారు. తదుపరి తనిఖీల్లో, ఆపరేషన్ థియేటర్, కారిడార్ తదితర ప్రాంతాల్లో అపరిశుభ్రత ఉన్నట్లు గుర్తించారు. ఆసుపత్రిలో రిజిస్టర్డ్ కన్సల్టెంట్ డాక్టర్ల స్థానంలో ఇతరులు సేవలు అందిస్తున్నారని, ఇది క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా జనని ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తూ నోటీసు జారీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే, ప్రస్తుతం ఆసుపత్రిలో అపెండిసెక్టమీ చేసిన రోగి డిశ్చార్జ్ అయ్యేంత వరకూ ఆసుపత్రిని తెరిచి ఉంచేందుకు అనుమతినిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఆసుపత్రి నిర్వహణలో మార్పులు చేయాలంటే, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి ముందుగా అనుమతి పొందాల్సిన అవసరం ఉందని, లేకపోతే అది నిబంధనల ఉల్లంఘన కింద పరిగణించబడుతుందని డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి స్పష్టం చేశారు. ఈ తనిఖీల నేపథ్యంలో ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.





# ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం

## స్థానిక సంస్థలపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో కాంగ్రెస్ కాలయాపన
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బిజెపి నిరంతర పోరాటం
- తక్షణమే 42% బీసీ రిజర్వేషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికలు జరపండి
- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ డిమాండ్



**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు. ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ పార్టీ అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిని, ఆ కాలంలో జరిగిన అన్యాయాలను ప్రజలకు గుర్తుచేస్తోంది. ప్రజలు ఆ చీకటి రోజులను మర్చిపోలేదు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరిపించాలని ఇచ్చిన తీర్పు, ప్రజాస్వామ్యాన్ని అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెంపబెట్టు లాంటిదన్నారు. భారతీయ జనతా పార్టీ తొలి నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉంది. 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీదే. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా స్థానిక ఎన్నికలు జరపకపోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రజా ప్రతినిధి లేకపోవడం వల్ల గ్రామాల్లో ఎక్కడికక్కడ అభివృద్ధి కుంటుపడింది. కనీస సౌకర్యాలు లేవు. అభివృద్ధి కుంటుపడిందన్నారు. గతంలో ఉన్న సర్పంచులు స్థానిక ప్రజల ఒత్తిడితో అభివృద్ధి పనులు చేపట్టినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోయారు. కొందరు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. కాంగ్రెస్‌కు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదని, ప్రజా తీర్పును లెక్కచేయని నియంతృత్వ ధోరణితో పనిచేస్తోందని ఇప్పుడు హైకోర్టు తీర్పుతో మరోసారి ప్రజలకు స్పష్టం అయిందన్నారు. భారతీయ జనతా పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని అసమర్థతను, వైఫల్యాలను, మోసాలను నిలదీస్తూనే ఉన్నాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో కూడిన స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కుమార్ డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 42% బీసీ రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల్లో అమలు చేస్తూ వెంటనే ఎన్నికలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఇది సర్పంచ్ ఎన్నికలైనా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లేదా మున్సిపల్ ఎన్నికలైనా కావచ్చు ప్రజాస్వామ్యబద్ధంగా నిలకడగా కొనసాగాలి. ప్రత్యేక అధికారుల ద్వారా వ్యవస్థ నడిపించినా, వారే ప్రజా ప్రతినిధులుగా పనులు చూస్తున్నా, ఆ గ్రామాల్లో లేదా పట్టణాల్లో సమస్యలు పరిష్కారమవడం లేదు. ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన నాయకులే ప్రజల కోసం బాగా పనిచేస్తారు. రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగే కాంగ్రెస్ నాయకులు.. అసలైన ప్రజాస్వామ్య పరిరక్షులు అని చెప్పుకుంటున్న మీరు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనిడిమాండ్ చేసారు.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర కలిగిన పార్టీది. 50 ఏళ్ల క్రితం విధించిన ఎమర్జెన్సీలో కాంగ్రెస్ పార్టీ ఎలా 21 నెలల పాటు ప్రజలను వంచించిందో దేశం మొత్తం చూసింది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన అప్పటి జనసంఘ్ నాయకులు, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు జైళ్లకు పోయారు. ఆ తత్వమే ఇప్పుడు తెలంగాణలోనూ కొనసాగుతోంది. భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యం పట్ల పూర్తి నిబద్ధతతో, స్థానిక సంస్థల బలోపేతం కోసం నిరంతరం పోరాడుతోంది. గ్రామీణ అభివృద్ధి కోసం గళమెత్తింది. ఎన్నో పోరాటాల తరువాత ఈ రోజు హైకోర్టు తీర్పు వచ్చింది. తీర్పు ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే 42% బీసీ రిజర్వేషన్ అమలు చేసి, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాల్సిందేనని ఎస్.కుమార్ డిమాండ్ చేసారు.

# ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య
- పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, అద్దె భవనాల బిల్లులను రిలీజ్ చేయాలి
- టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టల్ లు ఏర్పాటు చేసి విద్యనందిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వి నియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ ఉంటూ పాఠశాలలో వి ద్యను అభ్యసిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆకాంక్షించారు. తెలం గాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యాన గర్ బిసి భవన్ లో టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులతో కూడిన పోస్టర్ ను ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 120 బీసీ కాలేజ్ హాస్టల్స్, 64 ఎస్సీ, 20 ఎస్టీ హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. చదువుకునే బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్ సౌకర్యం ఉచితంగా ఏర్పాటు చేశారన్నారు. పోషక విలువలతో కూడిన సన్న బియ్యం రుచికరమైన ఆహారం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ కాలేజీలు హాస్టల్స్ వైపు వెళ్లి డబ్బులు వృధా చేసుకుని ఆర్థిక ఇబ్బందులకు గురి కావ ద్దని, అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ హాస్టల్స్ ఉన్నప్పుడు సద్వినియోగం చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్స్ కొరకు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం కూరెళ్ళ మహేష్ కుమార్ విద్యార్థులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా లగ్జరీగా చదువు కునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వ హాస్టల్స్ లలో ఉందన్నారు. కానీ పెరుగుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరిన్ని హాస్టల్స్ పెంచాలని కోరారు. ఉన్న హాస్టల్స్ కు ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో యజమానులు ఎప్పుడు తాళం వేస్తారో తెలవని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు అద్దె భవనాల బిల్లులను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ నక్క రమేష్, సతీష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మస్క పవన్ కుమార్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లాపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా విశ్వకర్మ యువ యాత్ర





**ఆకాంక్ష శేరిలింగంపల్లి :** విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యువయాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ ,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీశైలం ఆలయం వరకు జరిగిన ర్యాలీ విజయవంతంగా జరిగిందనీ విశ్వకర్మ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కే ఎమ్ కిరణ్ కుమార్, అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం, శంకరాచారి, కార్పొరేటర్ రవి చారి, గణేష్ చారి, సొంకోజు కృష్ణ చారి, ముతోజు మధుచారి ఇతర విశ్వకర్మ సంఘాల నాయకులు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వకర్మ యువ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతంగా జరిగిందని, హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు ఉన్న ప్రముఖ విశ్వకర్మ ఆలయాలను దర్శించుకుంటూ మరియు విశ్వకర్మ బంధువులను కలుస్తూ ర్యాలీ సాగిందని, విశ్వకర్మ ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారికి రాజకీయ ప్రాతినిధ్యం అవకాశాలు కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం అధ్యక్షులు కూరెళ్ళ శివరాం, ప్రధాన కార్యదర్శి సొల్లేటి ప్రభాకర్ చారి మరియు కార్య నిర్వహణ సభ్యులు వడ్ల కమలాకర్ చారి, ఆమంచ శివ ఆచారి, మునిగంటి త్రినాధ్ చారి, వంగోజు తేజా ఆచార్య, పోలోజు కార్తిక్ చారి, ఎంకోజు నరేష్ చారి, మారోజు నవీన్ చారి, ఆసం సాయికుమార్, లోకేష్ చారి లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, నవీన్ చారి, హరి చారి, నరేష్ చారి, కార్తీక్ చారి, ప్రభాకర్ చారి, తేజ చారి, సదానందం చారి, మోనా చారి, లింగా చారి మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో విశ్వకర్మ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

# వైజ్ మెన్ క్లబ్ సెంట్రల్ కార్యవర్గ ఎన్నిక



**ఆకాంక్ష :** వైజ్ మెన్ క్లబ్ సెంట్రల్ ఇండియా రీజియన్ డైరెక్టర్ గా ప్రముఖ న్యాయవాది ఎస్ రాజశేఖర్ రావు,రీజినల్ సెక్రటరీగా ప్రముఖ జర్నలిస్ట్ నేత ఎండి సలీమ్ పాషాలు ఎన్నికయ్యారు. హైదరాబాద్ లోని ద సెయింట్ హోటల్ లో జరిగిన కన్వెన్షన్ లో 2025-26 కు సంభందించిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వైజ్ మెన్ క్లబ్ ఇండియా ఏరియా అధ్యక్షులు రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ సమావేశంలో పి ఆర్ డి ఓ శ్రీనివాస్ రెడ్డి రిసెప్షన్ కమిటీ చైర్మన్ గా,పిఆర్డీ లు అట్లూరి రామకృష్ణ, ఖలేబ్,సర్వేశ్వర్ రావు లు ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన బాడీతో పాటు ఎలెక్ట్ ఆర్డీ గా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రీజనల్ డైరెక్టర్ రాజశేఖర్ రావు,రీజనల్ సెక్రటరీ ఎం డి సలీమ్ పాషా లు మాట్లాడుతూ ఈ నెల 29 న కొచ్చి లో జరిగే ఇండియా కన్వెన్షన్ కి పెద్ద ఎత్తున తరలివెళు _న్నట్లు,విజయవంతం చేయాలని కోరారు. తమ పదవి కాలంలో వైజ్ మెన్ కార్యకలాపాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నందుకు ఇండియా ఏరియా అధ్యక్షులు రాధాకృష్ణన్,పిఆర్డీలు ఓ ఎస్ రెడ్డి,అట్లూరి రామకృష్ణ,సర్వేశ్వర్ రావు,ఖాలేబ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

### అభినందనల వెల్లువ

వైజ్ మెన్ సెంట్రల్ ఇండియా రీజియన్ నూతన ఆర్డీ,సెక్రటరీలుగా ఎన్నికైన రాజశేఖర్ రావు,సలీమ్ పాషా,ఎలెక్ట్ ఏ శ్రీనివాస్ లను పలువురు న్యాయవాదులు,జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నాయకులు ప్రణయ్ ముదిరాజ్,యాసిన్,జయరాం,ఫారూఖ్,తదితరులు ఘనంగా సన్మానించారు.

# మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల సమస్యల పై బి ఆర్ ఎస్ బడి బాట కార్యక్రమం.



**శేరిలింగంపల్లి :** షాడో తెలంగాణహఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యల పై బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్ కుమార్, రంగారెడ్డి జిల్లా కో బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ ఎ దుర్గా ప్రసాద్, జె కిరణ్, వై. రాజు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ వి ఇంచార్జీ వై రాజు స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు హఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి బి.సి సెల్ అధ్యక్షులు ముద్దంగుల మల్లేష్ ల ఆధ్వర్యంలో బడి బాట



కార్యక్రమం ను నిర్వహించారు పాఠశాల లలో ఉన్నటువంటి సమస్యలను, విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ వై. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాలలోకి వరద నీరు రాకుండా ప్రధాన గేట్ వద్ద డ్రైనేజ్ మ్యాన్ హోల్ ఏర్పాటు చేయాలని వారికి ముఖ్యంగా వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లకు తెలియజేశారు. మెయిన్ గేట్ నుండి లోపలి వరకు ఒక ర్యాంపు ను తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని వాలా హరీష్ రావు స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని బి ఆర్ ఎస్ వి విభాగం తో పాటు వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లు ఈ సందర్భంగా తెలిపారు.

## బోడె నేతృత్వంలో ప్రగతిపథంలో పెనమలూరు నియోజకవర్గం:యలమంచిలి




**కంకిపాడు, ఆకాంక్ష :** కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగుగా తొలి ఏడాది పాలనను అందరి అంచనాలకు మించిన స్థాయిలో విజయవంతంగా పూర్తి చేసుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సర్వతోముఖాభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోందని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు హర్షం వ్యక్తం చేశారు.కంకిపాడు మండల పరిధిలోని ఏడు కీలకమైన %= ఽ దీ% రహదారుల అభివృద్ధి నిమిత్తం రూ.1.86 కోట్ల మంజూరు చేయించిన నేపథ్యంలో, నేటి ఉదయం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సామాన్య ప్రజా సంక్షేమం, నియోజక అభివృద్ధి విషయంలో అవిశ్రాంతంగా శ్రమిస్తున్న పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ కి కంకిపాడు మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు.ఇప్పుడు తాజాగా మంజూరు అయిన నిధులతో కలుపుకుంటే, గత ఏడాది కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎన్నో కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించడమే కాకుండా ఆయా అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల సమన్వయంతో అను నిత్యం సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ, పనులు పూర్తి చేయడంలో కాలయాపనకు తావు ఇవ్వకపోవడం బోడె ప్రసాద్ ప్రత్యేక శైలి అని కొనియాడారు.

## 26 నుంచి వృద్ధులకు రేషన్ సరుకులు పంపించండి



**పెడన, ఆకాంక్ష :** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులకు వికలాంగులకు 5 రోజుల ముందుగానే రేషన్ ఇంటి వద్దనే అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా పెడన ఇంచార్జ్ తహసీల్దార్ కూనపురెడ్డి అనిల్ కుమార్ మాట్లాడుతు మండల పరిధిలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఈనెల 26వ తేదీ నుండి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించాలని డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నెల 1 తేదీ నుండి రేషన్ ఇస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 5 రోజులు ముందుగా వృద్ధులకు,వికలాంగులకు వారి ఇళ్లకు వెళ్లి రేషన్ అందించాలన్నారు.

## దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి యుగం

**ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి**



**రంపచోడవరం, ఆకాంక్ష :** 1975 జూన్ 25 బ్లాక్ డే అని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అన్నారు. 1975 జూన్ 25న అప్పట్లో దేశ ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ప్రజాస్వామ్యవాదుల్ని అత్యంత క్రూరంగా వేధించారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి అకృత్యాల వల్ల దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రమాదంలో పడతాయని బుధవారం రంపచోడవరం మండలం చెరువూరు గ్రామం,మారేడుమిల్లి మండలం ధారవాడ, గ్రామాలలో ఆయన పర్యటించి గ్రామస్తులతోఎమర్జెన్సీ బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు.'మన దేశంలో రాజ్యాంగమే అత్యుత్తమని ప్రజాస్వామ్య విలువలున్న ఈ దేశంలో జూన్ 25ని ఎప్పటికీ మర్చిపోలేమని,అది దేశ చరిత్రలో ఒక చీకటి యుగం" అని భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు)అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుండ్ల కృష్ణ రెడ్డి,సారపు ప్రతాప్ దొర, కాకూరి జయలక్ష్మి, కురసం వెంకన్న, సొల్ల విశ్వ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం : యార్లగడ్డ



**గన్నవరం, ఆకాంక్ష :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదరోగుల పాలిట వరంగా మారిందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరు చేయించిన ఎల్ఓసి లను ఆయన అందజేశారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉంగుటూరుకు చెందిన అంబటి రంగారావుకు రూ.70 వేలు, గన్నవరంవాసి నాగసూరి లక్ష్మీ నాంచారయ్యకు రూ.2.75 లక్షల ఎల్ఓసిలను రోగుల కుటుంబ సభ్యులకు వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పేద రోగులకు సత్వర, కార్పొరేట్ వైద్యం అందించేందుకు సీఎం సహాయానిధి ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు నూతన దిశగా అనిల్ చలమలశెట్టి



**మచిలీపట్నం, ఆకాంక్ష :** పర్యావరణ పరిరక్షణను జీవిత లక్ష్యంగా మలుచుకుని గ్రీన్ ఎనర్జీ రంగంలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన పారిశ్రామికవేత్త అనిల్ కుమార్ చలమలశెట్టి కి, కృష్ణా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనుంది. ఈ నెల 25 బుధవారం మచిలీపట్నంలో జరుగనున్న స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతులమీదుగా ఆయన ఈ గౌరవాన్ని స్వీకరించనున్నారు. పర్యావరణ స్థిరత్వం, పునరుత్పాదక శక్తుల అభివృద్ధి కోసం అనిల్ చేసిన కృషి దేశీయ స్థాయిని దాటి అంతర్జాతీయ వేదికల దృష్టిని ఆకర్షించింది. "గ్రీన్‌కో గ్రూప్" వ్యవస్థాపకులుగా ఆయన తీసుకున్న దిశా నిర్దేశం, భారత్‌ను గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రముఖ దేశంగా తీర్చిదిద్దుతోంది.

### గౌరవ డాక్టరేట్ లకు దక్కిన ఘనత

ఇది అనిల్‌కు రెండో గౌరవ డాక్టరేట్. 2023 మే 31న జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కాకినాడ వారు కూడా ఆయనకు "డాక్టర్ ఆఫ్ సైన్స్ (హానొరిస్ కాసా)" డిగ్రీను గవర్నర్ నజీర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ప్రతిభకు ప్రతీకగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (%×ాణ%) సంస్థ ప్రధానం చేస్తున్న "గోల్డెన్ పీకాక్ అవార్డు" న్యూఢిల్లీలో అందుకున్నారు. ఐటీ రంగం నుంచి గ్రీన్ ఎనర్జీ ఉద్యమం వరకు మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అనిల్, తన వృత్తి జీవితాన్ని ఐటీ రంగంలో ప్రారంభించి లండన్, భారత్‌లో %ణఅస్త్రఉ ౖవత్రీవ జుత్వతీజూతీఅంవం% సంస్థలో అనుభవాన్ని సంతరించుకున్నారు. అయితే దేశానికి తక్కువ కార్బన్ శక్తి పరిష్కారాలను అందించాలన్న సంకల్పంతో ఐటీ కెరీర్‌ను వదిలి గ్రీన్ ఎనర్జీ రంగంలోకి అడుగుపెట్టారు. గ్రీన్‌కో , ఎసిఈ అర్బన్ గ్రూప్ వంటి సంస్థలను స్థాపించి, పునరుత్పాదక శక్తి సామర్థ్యంలో భారత్ మొత్తం 10% పెరిగేలా దోహదపడ్డారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో విప్లవాత్మక ప్రాజెక్టులతో భారత పునరుత్పత్తి శక్తి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నారు. కాకినాడలో %ఖూణ% 3 బిలియన్ల పెట్టుబడితో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్లాంట్‌ను నిర్మిస్తున్నారు. అలాగే బెల్జియం సంస్థ John Cockerill తో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రోలైజర్ తయారీ యూనిట్‌ను భారత్‌లో నిర్మిస్తున్నారు.

### అనంతపురాన్ని గ్రీన్ ఎనర్జీ గెట్‌వేగా మలుస్తూ...

అనంతపురం జిల్లాలో గ్రీన్‌కో ఆధ్వర్యంలో అనేక గ్రీన్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. ముఖ్యంగా పిన్నాపురం వద్ద ఏర్పాటు చేస్తున్న "ఇంటిగ్రేటెడ్ రిన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ (iRESP)" ప్రపంచంలోని అతిపెద్ద పునరుత్పాదక శక్తి నిల్వ కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.

### సౌర శక్తి: 4000 మెగావాట్లు గాలి శక్తి: 10000 మెగావాట్లు

పంప్డ్ హైడ్రో స్టోరేజ్: 1680 మెగావాట్లు (10,080 MWh స్టోరేజ్ సామర్థ్యం) OCPSP: దేశంలోనే మొట్టమొదటి "ఆఫ్–స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్" ప్రాజెక్ట్ – రోజుకు 20,000 మెగావాట్ల శక్తి నిల్వ సామర్థ్యం. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రం 'ఎనర్జీ స్టోరేజ్ రాజధాని'గా గుర్తింపు పొందుతూ, దేశవ్యాప్తంగా డీకార్బనైజ్డ్ తయారీ కేంద్రంగా ఎదగనుంది. ఇప్పటికే ONGC, Keppel Infra, POSCO వంటి అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పడ్డాయి.

### సేవా భావం - కుటుంబ వారసత్వం

అనిల్ కుటుంబం సేవా భావం దాతృత్వానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన తండ్రి డా. సురేంద్రనాథ్ ప్రముఖ వైద్యులు. హైదరాబాద్ ఈఎస్ఐ హాస్పటల్లో సుదీర్ఘకాలం సేవలందించి పదవి విరమణ పొందారు. అనంతరం కూడా ఉచిత వైద్య సేవలు అందించేవారు. రైతు కుటుంబం నేపథ్యం గల వీరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినవారు. మన దేశీయ ఆరోగ్య సంరక్షణ సంప్రదాయాలకు , ప్రయోజనాలు గుర్తించిన డాక్టర్ సురేంద్రనాథ్ తమ పొలాల్లో ఔషధ మొక్కలు సాగు చేసేవారు. దేశంలోనే రెండవ మునిసిపాలిటీగా ఖ్యాతి ఉన్న మచిలీపట్నం మున్సిపాలిటీకి మొట్టమొదటి మహిళా చైర్ పర్సన్ గా మాతృమూర్తి చలమల శెట్టి వెంకటలక్ష్మి సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. వీరు దాతృత్వానికి మరో పేరుగా నిలిచారు.ఈ సేవా భావాన్ని అనుసరించిన అనిల్, దాతృత్వ కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాసంక్షేమానికి విస్తృతంగా సేవలందిస్తున్నారు.

### గౌరవం - దేశానికి మార్గదర్శకం

భవిష్యత్ తరాల పర్యావరణ భద్రతను దృష్టిలో పెట్టుకుని, శాస్త్రీయ, సాంకేతిక, ఆవిష్కరణాత్మక దృక్పథంతో అనిల్ సాగిస్తున్న ప్రయాణం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అటువంటి గొప్ప నాయకత్వాన్ని గౌరవించేందుకు కృష్ణా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రకటించడం, రాష్ట్రానికే కాక దేశానికీ గర్వకారణం.

# మచిలీపట్నంలో నారా లోకేష్ కు బ్రహ్మరథం

**కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు మచిలీపట్నం వచ్చిన లోకేష్**





- మూడు స్థంభాల సెంటర్ లో లోకేష్ కు అపూర్వ స్వాగతం
- ఫ్లే కార్డులతో లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన తల్లికి వందనం లబ్ధిదారులు
- తల్లులతో ప్రత్యేకంగా మాట్లాడిన లోకేష్
- నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ
- ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత

**మచిలీపట్నం, ఆకాంక్ష :** కృష్ణాజిల్లా మచిలీపట్నం పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు గాను నారా లోకేష్ బుధవారం ఉదయం మచిలీపట్నం వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నాయకత్వంలో స్థానిక మూడు స్థంభాల సెంటర్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు లోకేష్ కు బ్రహ్మరథం పట్టారు. 'తల్లికి వందనం' పేరుతో తమ పిల్లల విద్యాభివృద్ధికి రూ.15వేలు చొప్పున ఆర్థిక సాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తల్లులంతా నారా లోకేష్ కు అపూర్వ స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, గ్రామ పంచాయతీ నుండి వేలాది మంది కార్యకర్తలు లోకేష్ పర్యటనలో పాల్గొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ముందుగా లోకేష్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా భేటీ అయి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మూడు స్థంభాల సెంటర్ నుండి హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వద్ద జల్దు వారి తోటలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు లోకేష్ భారీ ర్యాలీగా తరలివచ్చారు. దారి పొడవున కార్యకర్తలు లోకేష్ కు నీరాజనాలు పలికారు. గత ఎన్నికల్లో పార్టీ విజయానికి అవిరళ కృషి చేసిన 90 మంది ఉత్తమ కార్యకర్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై వారి సేవలకు కృతజ్ఞతగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ప్రధాన వేదిక వద్ద ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ యేడాది పాలనలో సాధించిన విజయాలను కార్యకర్తలకు వివరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడమే కాకుండా జగన్మోహనరెడ్డి అరాచకాలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. భోజన విరామం అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తో కలిసి కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. నారా లోకేష్ పర్యటనలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, శాప్ ఛైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో 11 సంవత్సరాల బీజేపీ నేతృత్వంలో అన్ డిక్లేర్డ్ ఎమర్జెన్సీ పాలన

**ఆకాంక్ష విజయవాడ ప్రతినిధి జూన్ 25 :** 11 సంవత్సరాల బీజేపీ నేతృత్వంలో అన్ డిక్లేర్డ్ ఎమర్జెన్సీ పాలన జరిగిందనీ ఏపీ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ ఒక్క ప్రకటనలో తెలిపారు. 50 సంవత్సరాల క్రితం జరిగిన ఎమర్జెన్సీ పరిస్థితులపై నేడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.దేశంలో జర్నలిజాన్ని కట్టడి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు, అరెస్టులతో భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల కమిషన్ నుండి న్యాయవ్యవస్థ వరకు, ప్రజాస్వామ్యం యొక్క ప్రతి వ్యవస్థ కూడ ఒత్తిడిలో ఉందన్నారు. అసమ్మతిని కూడ నేరంగా పరిగణిస్తారనీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, కార్యకర్తలు మరియు ప్రతిపక్ష నాయకులను "దేశ వ్యతిరేకులు"గా ముద్రవేస్తూ అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీ అధికారులను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదన్నారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగిన ఫలితాలు పూర్తిగా తారుమారు చేయబడుతున్నాయని, ఈవీఎంలపై ప్రజలకు, రాజకీయ పార్టీలకు నమ్మకం లేని పరిస్థితిని తీసుకువచ్చారన్నారు. ఎలక్షన్ కమిషన్ అధికారులు కూడా వీడియో ఫుటేజ్ లను ఎన్నికలు అయిన అనంతరం, త్వరితగతిన తొలగిస్తామని ప్రకటించడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మతపరమైన అంశాలతో సమాజాలను విడగొట్టడం తో అమాయకులైన ప్రజల్లో హింస చెలరేగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసేది పాలన కాదనీ, ఇది ప్రజాస్వామ్య ముసుగు ధరించిన నిరంకుశత్వం అని అన్నారు.

# తల్లి హత్య కేసులో అరెస్ట్

## ప్రేమ వ్యవహారంలో ఉద్రిక్తతతో నిండిన ఘోర ఘటన

**మెదక్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** జీడిమెట్లలో తల్లిని హత్య చేయించిన పదో తరగతి బాలిక కేసు ఉత్కంఠ కలిగిస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు శివ (19) ని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలికతో పాటు ఈ హత్యలో పాల్గొన్న శివ తమ్ముడిని హోంకు తరలించినట్టు బుధవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో డీసీపీ సురేష్ కుమార్ వెల్లడించారు.




### ప్రేమ వ్యవహారంలో అడ్డుపడిందన్న కోపంతో తల్లిని హత్యకు గురిచేసిన బాలిక....

షాపూర్‌నగర్ న్యూ ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన అంజలి (39)కి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. గతంలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా శివ అనే యువకుడితో (ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతూ, డీజే ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి) పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. ఈ విషయం తల్లిదండ్రులకు తెలిసింది. తొలుత అంజలి ఈ ప్రేమను అంగీకరించినప్పటికీ, అనంతరం వ్యతిరేకంగా మారింది. దీంతో అంజలి తరచూ కుమార్తెను తీవ్రంగా మందలించడం, కొట్టడం మొదలుపెట్టింది.

### మూడు సంవత్సరాల క్రితమే మొదలైన అనుబంధాల తగాదా....

అంజలి మొదటి భర్తకు పుట్టిన పెద్ద కూతురు ఈ బాలిక. రెండో భర్త ద్వారా పుట్టిన చెల్లెలిపై అంజలి ఎక్కువ ప్రేమ చూపిస్తుందన్న అనుమానం బాలికలో పెరిగింది. గతంలో ఏడవ తరగతిలో చదువుతున్నప్పుడే తల్లి హింసించడాన్ని తట్టుకోలేక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనుభవం బాలికకు ఉంది. అయినా తల్లి వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### హత్యకు ముందు నెల రోజుల నుంచి పక్కా ప్రణాళిక....

ఈనెల రెండో వారంలో బాలిక, చెల్లెలుతో కలిసి నాలుగు రోజుల పాటు శివ ఇంట్లో ఉన్నారు. తల్లి అంజలి ఒత్తిడితో ఇంటికి తిరిగి వచ్చిన బాలిక, ఈనెల 18వ తేదీన ఇంట్లో ఉన్న నగదు, బంగారాన్ని తీసుకుని శివతో పారిపోయింది. 19న అంజలి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు బాలికను 20న తిరిగి తల్లికి అప్పగించారు. ఇదే రోజు శివకు కోర్టులో హాజరుపరచాల్సి ఉండేది. కానీ, అంతలోనే బాలిక తన తల్లిని హత్య చేయాలని శివపై ఒత్తిడి తెచ్చింది. మొదట శివ నిరాకరించగా, తన మాట వినకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది.

### తమ్ముడితో కలిసి హత్య చేశాడు....

తదుపరి రోజున శివ తన 16 ఏళ్ల తమ్ముడితో కలిసి అంజలిని హత్య చేశాడు. ఈ సంఘటనలో శివను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మైనర్లైన బాలిక, శివ తమ్ముడిని బాల సుధారగృహానికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటన మరొకసారి సామాజిక మాధ్యమాల ద్వారా పెరుగుతున్న యువత ప్రేమ వ్యవహారాల అపవాద దృశ్యాన్ని నెరపిస్తోంది. ఈ హత్య కేసుపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# వైసీపీ నేత కుమారుడి నయా దందా రూ.8 కోట్లతో పరార్.. అరెస్టు చేసిన పోలీసులు




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మోసాలు పెరిగిపోతున్నాయి! తాజాగా వైకాపా నేత కుమారుడు లక్ష్మీ విజయ్‌కుమార్ కోట్ల రూపాయలు కొల్లగొట్టి అరెస్టయ్యాడు. ప్రీలాంచ్, బైబ్యాక్ స్కీమ్‌ల పేరుతో వందలాది మందిని మోసం చేశాడు. అతనికి అసలు భూములే లేకున్నా ఉన్నట్లు నమ్మించి నిండా ముంచాడు. ఈ మోసంలో ఇంకా ఎవరెవరు ఉన్నారో తెలుసుకోవాలని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టే ముందు జాగ్రత్తగా ఉండండాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, తాజాగా ఒక కీలక అరెస్టు చోటుచేసుకుంది. ప్రీలాంచ్, బైబ్యాక్ స్కీముల పేరుతో వందలాది మందిని మోసగించి, కోట్ల రూపాయలు వసూలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైకాపా) నేత, విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు కుమారుడు, ఏవీ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ లక్ష్మీ విజయ్‌కుమార్‌ను సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఈవోడబ్ల్యూ) పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు నెల రోజుల నుంచి తప్పించుకు తిరుగుతున్న నిందితుడు తెలుగు రాష్ట్రాల్లోని వందలాది మంది నుంచి రూ.8 కోట్లు వసూలు చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో లక్ష్మీ విజయ్‌కుమార్, తన అనుచరులతో కలిసి ఈ రియల్ ఎస్టేట్ మోసానికి తెరలేపినట్లు పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్‌లోని మాదాపూర్, కావూరి హిల్స్‌లో ఏవీ ఇన్‌ఫ్రాకాన్ మరియు ఏవీ ఆర్గానో ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కార్యాలయాలను స్థాపించాడు. అతడికి సొంతంగా భూమి లేకపోయినప్పటికీ, ఉన్నట్లు నమ్మబలికి ప్రజలను మోసగించాడు. ప్లాట్లు కొనుగోలు చేస్తే భారీ లాభాలు వస్తాయని, పెట్టుబడులు, బైబ్యాక్, ప్రీలాంచ్ వంటి ఆకర్షణీయమైన పథకాలను ప్రచార పత్రాలు (బ్రోచర్లు), ఇతర మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశాడు. యాదగిరిగుట్ట, నారాయణఖేడ్, బుదేరా వంటి ప్రాంతాల్లో తమకు వెంచర్లు ఉన్నాయని నమ్మించి అమాయకులను ఆకర్షించాడు. ఈ మోసానికి గురైన బాధితుల్లో భూపతి ప్రదీప్ వంటి వారు ఉన్నారు. ఆయన రూ.84 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా సైబరాబాద్ ఈవోడబ్ల్యూ అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న ఇతర నిందితుల ఆచూకీని గుర్తించడానికి, దుర్వినియోగం చేసిన నిధుల లెక్క తేల్చేందుకు పోలీసులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. సైబరాబాద్ ఈవోడబ్ల్యూ డీసీపీ కె. ప్రసాద్, ఏసీపీ హుస్సేన్‌నాయుడు బుధవారం ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రియల్ ఎస్టేట్ రంగంలో లాభాలు వస్తాయనే ఆశతో చాలా మంది అమాయకులు ఇలాంటి మోసగాళ్ల చేతిలో చిక్కుకుంటున్నారు. అధిక లాభాలను ఆశ చూపి, తక్కువ సమయంలో భారీ రాబడులు ఇస్తామంటూ మోసాలకు పాల్పడే సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భూమికి సంబంధించిన పత్రాలను, యాజమాన్య హక్కులను, ప్రాజెక్టు అనుమతులను క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి. ప్రభుత్వం నిర్దేశించిన రెరా (%=జు=ూ%) వంటి నియంత్రణ సంస్థల కింద ప్రాజెక్టు నమోదు చేయబడిందా లేదా అని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం .ఈ సంఘటన రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఎంత అవసరమో మరోసారి చెబుతోంది. ఒక రాజకీయ నాయకుడి కుమారుడు ఇలాంటి మోసాలకు పాల్పడటం ప్రజల్లో మరింత అపనమ్మకాన్ని పెంచుతుంది. పోలీసులు ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, బాధితులకు న్యాయం చేయాలని.. ఇలాంటి మోసాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇది భవిష్యత్తులో ఇలాంటి మోసాలను నివారించడానికి, ప్రజల పెట్టుబడులకు భద్రత కల్పించడానికి సహాయపడుతుంది.

# రేషన్ కార్డు లబ్ధిదారులకు 'కొత్త' కష్టం.. సెప్టెంబర్ వరకు రేషన్ రాదు..!



**తెలంగాణ :** తెలంగాణలో కొత్త ఆహార భద్రత కార్డులు పొందిన వేలాది మంది లబ్ధిదారులకు నిరాశ ఎదురైంది. జూన్, జులై, ఆగస్టు నెలలకు కలిపి ఒకేసారి రేషన్ పంపిణీ చేస్తుండగా.. కొత్తగా మంజూరైన కార్డులకు మాత్రం రేషన్ అందటం లేదు. కొత్త కార్డుదారులు సెప్టెంబర్ వరకు ఆగాల్సిందేనని రెవెన్యూ అధికారులు, డీలర్లు చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సరుకులు ఈనెల 1 నుంచి పంపిణీ చేస్తుండగా.. 30 వరకు లబ్ధిదారులకు రేషన్ అందించనున్నారు. అయితే కొత్తగా ఆహార భద్రత కార్డులు పొందిన వారికి మాత్రం తీవ్ర నిరాశ ఎదురైంది. కొత్త కార్డులు మంజూరయ్యాయన్న సంతోషంతో కార్డుదారులు రేషన్ డీలర్ల వద్దకు వెళ్లగా.. వారందరికీ జూన్ నెల రేషన్ కోటా రాలేదని డీలర్లు తేల్చి చెప్పారు. అంతేకాదు, జూలై, ఆగస్టు నెలల కోటా కూడా రాదని స్పష్టం చేయడంతో చేసేదేమీ లేక వేలాది మంది కార్డుదారులు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించి, దరఖాస్తులు ఆహ్వానించింది. అయితే, 2021 నాటికి కొందరికి మాత్రమే ఆహార భద్రత కార్డులు పంపిణీ చేసింది. అప్పటికే ఉన్న కార్డులలో చనిపోయిన వారి పేర్లను తొలగించినప్పటికీ, కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగినా నమోదు చేయలేదు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సైతం చాలా మంది అర్హులు అందుకోలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ప్రజాపాలన, మీసేవా కేంద్రాల ద్వారా రేషన్ కార్డులకు దరఖాస్తులు ఆహ్వానించింది. చాలా మంది లబ్ధిదారులు కొత్తగా రేషన్ కార్డులు పొందారు. అయితే కొత్త కార్డులు మంజూరైన వారికి మాత్రం రేషన్ అందలేదు. జూన్ నెలలోనే మూడు నెలలకు సరిపడా అంటే ఆగస్టు వరకు రేషన్ బియ్యం ఇచ్చేయడంతో ఇప్పుడు కొత్త కార్డుదారులు రేషన్ బియ్యం అందుకోవాలంటే సెప్టెంబర్ వరకు ఆగాల్సిందేనని రెవెన్యూ అధికారులు, డీలర్లు పేర్కొంటున్నారు. దీంతో కొత్త రేషన్ కార్డులపై ఆశలు పెట్టుకున్న వేలాది కుటుంబాలకు తీవ్ర నిరాశను మిగిలింది. ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించి అర్హులైన లబ్ధిదారులకు వెంటనే రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఈ నెల 29 న కొచ్చి లో జరిగే ఇండియా కన్వెన్షన్ ను విజయవంతం చేయాలి



**హైదరాబాద్, ఆకాంక్ష:** వైజ్ మెన్ క్లబ్ సెంట్రల్ ఇండియా రీజియన్ డైరెక్టర్ గా ప్రముఖ న్యాయవాది ఎస్ రాజశేఖర్ రావు,రీజినల్ సెక్రటరీగా ప్రముఖ జర్నలిస్ట్ నేత ఎండి సలీమ్ పాషాలు ఎన్నికయ్యారు. హైదరాబాద్ లోని ద సెయింట్ హోటల్ లో జరిగిన కన్వెన్షన్ లో 2025-26 కు సంభందించిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వైజ్ మెన్ క్లబ్ ఇండియా ఏరియా అధ్యక్షులు రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ సమావేశంలో పి ఆర్ డి ఓ శ్రీనివాస్ రెడ్డి రిసెప్షన్ కమిటీ చైర్మన్ గా,పిఆర్డీ లు అట్లూరి రామకృష్ణ, ఖలేబ్,సర్వేశ్వర్ రావు లు ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన బాడీతో పాటు ఎలెక్ట్ ఆర్డీ గా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రీజనల్ డైరెక్టర్ రాజశేఖర్ రావు,రీజనల్ సెక్రటరీ ఎం డి సలీమ్ పాషా లు మాట్లాడుతూ ఈ నెల 29 న కొచ్చి లో జరిగే ఇండియా కన్వెన్షన్ కి పెద్ద ఎత్తున తరలివెళు తున్నట్లు,విజయవంతం చేయాలని కోరారు. తమ పదవి కాలంలో వైజ్ మెన్ కార్యకలాపాలను ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నందుకు ఇండియా ఏరియా అధ్యక్షులు రాధాకృష్ణన్,పిఆర్డీలు ఓ ఎస్ రెడ్డి,అట్లూరి రామకృష్ణ,సర్వేశ్వర్ రావు,ఖాలేబ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

### అభినందనల వెల్లువ

వైజ్ మెన్ సెంట్రల్ ఇండియా రీజియన్ నూతన ఆర్డీ,సెక్రటరీలుగా ఎన్నికైన రాజశేఖర్ రావు,సలీమ్ పాషా,ఎలెక్ట్ ఏ శ్రీనివాస్ లను పలువురు న్యాయవాదులు,జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నాయకులు ప్రణయ్ ముదిరాజ్,యాసిన్,జయరాం,ఫారూఖ్,తదితరులు ఘనంగా సన్మానించారు.

# జర్నలిస్టుల పిల్లలందరికీ స్కూల్ ఫీజు లో రాయితీ కల్పించాలి: తెలుగు మీడియా ఫెడరేషన్



**చిలకలూరిపేట, ఆకాంక్ష :** తెలుగు మీడియా ఫెడరేషన్ సభ్యులు చిలకలూరిపేట గ్రామీణ ఎం ఈ ఓ చంద్రకళ ను కలిసి జర్నలిస్టు ల పిల్లలకు పాఠశాలల లో ఫీజ్ 50% రాయితీ గురించి పలనాడు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్ కాపీ అందచేశారు. అలాగే అక్రిడిటేషన్ లేని వర్కింగ్ పాత్రికేయుల పిల్లలకు కూడా ఫీజ్ రాయితీ వర్తింపచెయ్యాలని కోరారు. మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా అక్రిడేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. తెలుగు మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గట్టినేని సుమంత్ మాట్లాడుతూ అక్రి డిటేషన్ మంజూరు ఆలస్యం కావటం వలన వర్కింగ్ జర్నలిస్టు ఇబ్బంది పడుతున్నారని కాబట్టి వారి పిల్లలకు కూడా ఫీజు రాయితీ వర్తింపచెయ్యాలి అని కోరారు. కార్యక్రమం లో తెలుగు మీడియా ఫెడరేషన్ అధ్యక్షులు పొన్నూరు శివ, ప్రధాన కార్యదర్శి గట్టినేని సుమంత్, ఉపాధ్యక్షులు నారాయణ ,గుంజి బాజి, ఎలమంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.2.12 కోట్లు



**ఆకాంక్ష ( నవతరం).....** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను బుధవారం నిర్వహించారు. గడచిన 35 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ 2,12,38,410/-(రెండు కోట్ల,పన్నెండు లక్షల,ముప్పై ఎనిమిది వేల,నాలుగు వందల పది రూపాయలు) రాగా బంగారం 602 గ్రాములు,వెండి 613 గ్రాములు లభ్యం కాగా విదేశీ కరెన్సీ యుయస్ఏ 87 డాలర్లు తో పాటు మరికొంత విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల. సుబ్బారావు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,అర్చకులు,నాయీ బ్రాహ్మణులు,స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెం నుండి వాడపల్లికి ఆర్.టీ.సీ అదనపు బస్సులు.



**ఆకాంక్ష -అమలాపురం,జూన్25** ప్రతీ శనివారం రావులపాలెం నుండి వాడపల్లికి ఆర్.టీ.సీ అదనపు బస్సులు నడుపు తున్నట్లు జిల్లా ప్రజా రవాణా ధికారి ఎస్టిపి రాఘవ కుమార్ తెలిపారు. వాడపల్లికి జిల్లాలోని అమలాపురం, రావులపాలెం చుట్టుప్రక్కల గ్రామాల నుండి, అంతేకాకుండా దూరప్రాంతాల నుండి వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇవి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్ టి సి కోనసీమ జిల్లాలోని అన్ని డిపోల నుండి 22 ప్రత్యేక బస్సు సర్వీసుల తోపాటు, ఇవే కాకుండా రావులపాలెం నుండి వాడపల్లి కి మాత్రమే 8 బస్సులతో,104 ట్రిపులతో ప్రతీ 15 నిమిషాలకు ఇతర జిల్లాల నుండి వచ్చు బస్సులతో కలిపి సుమారుగా 96 బస్సులు ఆపరేట్ చేస్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిటిపివో డి శ్రీనివాస రావు సూచన మేరకు ప్రయాణికుల సౌకర్యార్థం రావులపాలెం నుండి వాడపల్లికి ప్రతీ10 నిమిషాలకు బస్సు ఉండే రీతిన మరిన్ని అదనపు బస్సులు ఏర్పాటుచేయడంజరిగిందన్నారు. కాబట్టి ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల్ని ఆశ్రయించకుండా ఈ సదవకాశాన్ని వినియోగించు కోవలసిందిగా సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు



బుధవారం దామర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,అలాగే ప్రభుత్వఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు

## గండ్ర పరామర్శ....



భూపాలపల్లి మండలం అజాంనగర్ గ్రామ వాస్తవ్యులు కీ.శే మాంతు బసవయ్య గారు మరియు నాగారం గ్రామ వాస్తవ్యులు కీ.శే మడిపే నాగయ్య, కీ.శే కోరండ్ల ప్రమీల గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు అదే విదంగా గణపురం మండలం, అప్పయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే.దోమల సమ్మయ్య గారు నిన్న మరణించగా నేడు వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బస్వరాజ్ పల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే సైండ్ల రాజయ్య గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి చీకటి రోజు ఎప్పటికీ మర్చిపోము ఎప్పటికీ క్షమించం : మాజీమంత్రి డాక్టర్ విజయ రామారావు గారు



ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని రేగొండ మండలంలోని %యాచీ% ఫంక్షన్ హాల్లో ఎమర్జెన్సీ డే సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్‌లిగారి అధ్యక్షతన జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి విజయ రామారావు గారు మరియు ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బెతి సుభాష్ రెడ్డి గారు హాజరై ముందుగా ఎమర్జెన్సీ కాలంలో నాటి ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి తిలకించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 1977 మార్చి 21వరకు ఇందిరాగాంధీ రాజకీయ ప్రత్యర్థులను జైలుపాలు చేసి ప్రతికలను సెన్సార్ చేశారన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నించిన పత్రికలపై తీవ్ర నిర్బంధం విధించారని, ప్రశ్నించే మేధావులు, పాత్రికేయుల గొంతునొక్కారని, ఎన్నో సంస్థలను రద్దు చేశారని విమర్శించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలోనే 1975 జూన్ 25న ఒక 'చీకటి రోజు'గా నిలిచిపోయింది. ఇదే రోజున నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అంతర్గత అస్థిరతను, అశాంతిని కారణంగా చూపుతూ జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కారు.

## నివాళులు...



పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెల్లి సదన్ కుమార్ గారి తల్లి, మీడియా పాత్రికేయుడు గూడెల్లి కార్తీక్ గారి నాయనమ్మ గూడెల్లి వీరమ్మ (85) గారు నిన్నటి సాయంత్రం అకాల మరణం చెందగా, ఈరోజు ఉదయం గూడెల్లి వీరమ్మ గారి పార్ధివదేహాన్ని సందర్శించి, పూలమాలలువేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, నాయకులు మడికొండ బ్రదర్స్, పోరండ్ల సంతోష్, మంద నాగరాజు, గోవిందు సురేష్ బొచ్చు భాస్కర్, గూడెల్లి కార్తీక్, బొచ్చు జితేందర్, గూడెల్లి రంజిత్, బీజేపీ నాయకుడు మార్త రాజభద్రయ్య, ఒంటెరు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ:** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు.దముందుగా ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి అక్కడున్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఎంత శాతం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అయిందని, కొత్త యూనిఫామ్స్ విద్యార్థులకు ఇచ్చారా, ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి




తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాలు చెబుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలోని 6, 9వ తరగతు లను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాల ప్రాంగణంలోని మధ్యాహ్న భోజనం వంట గది వద్ద వంటలు కలెక్టర్ పరిశీలించారు. అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల హాజరు ను పరిశీలించి కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, స్థానిక తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంఈవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు తీపి కబురు చెప్పిన రైల్వే మంత్రి



**తెలంగాణ :** తెలంగాణకు రైల్వేశాఖ తీపి కబురు అందించింది. త్వరలో కొత్త మెమూ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. కాజీపేట రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ద్వారా వీటి ఉత్పత్తి జరగనుంది. 716 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును కేవలం ఏడు నెలల్లో పూర్తి చేయనున్నారు. 2026 మే నుంచి ఇక్కడ కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ రైళ్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానతను పెంచుతాయి. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం లభిస్తుందని రైల్వే మంత్రి తెలిపారు. ఇండియన్ రైల్వే తెలంగాణకు తీపి కబురు చెప్పింది. ప్రజల ప్రయాణ అవసరాలను తీర్చడానికి, రైల్వే సేవలను మరింత విస్తరించడానికి త్వరలో రాష్ట్రానికి సరికొత్త మెయిన్ లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (మెమూ) రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ రైళ్ల ఉత్పత్తి తెలంగాణలోనే, ప్రఖ్యాత కాజీపేట రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్‌ఎంయూ) ద్వారా జరగడం విశేషం. ఇది రాష్ట్రంలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి, స్థానిక ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడుతుంది. కాజీపేటలోని ఆర్‌ఎంయూ నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, జనవరి నాటికి వీటిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రూ.716 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును కేవలం ఏడు నెలల్లో పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 2026 మే నెల నుండి కాజీపేట ఆర్‌ఎంయూలో మెమూ కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ప్రకటించడం, రాష్ట్రానికి ఇది ఒక పెద్ద ముందడుగుగా పరిగణిస్తున్నారు. స్వదేశీ తయారీకి ప్రాధాన్యత ఇస్తూ, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి ఇది బలాన్నిస్తుంది. రైల్వే ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యాలను అందించడానికి మెమూ రైళ్లను ప్రవేశపెట్టడం ఒక కీలకమైన చర్య. 16 నుంచి 20 కోచ్‌లు ఉండే ఈ మెమూ రైళ్లు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, సెమీ-అర్బన్ ప్రాంతాలను పెద్ద నగరాలతో అనుసంధానిస్తాయి. పండుగల సమయంలో, ఇతర ప్రత్యేక సందర్భాలలో ప్రయాణికులకు రద్దీని తగ్గించి, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయని రైల్వేమంత్రి వివరించారు. ఇవి తక్కువ దూర ప్రయాణాలకు చాలా అనుకూలంగా ఉంటాయి. వీటి ద్వారా ప్రయాణ సమయం తగ్గుతుంది. రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారతాయి. ఈ చర్యలు రాష్ట్ర రైల్వే నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడానికి, భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా విస్తరించడానికి మార్గం సుగమం చేస్తాయి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైల్వే ప్రాజెక్టులపై చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కొత్త మెమూ రైళ్లు తెలంగాణ ప్రజలకు ఆధునిక, సమర్థవంతమైన రవాణా వ్యవస్థను అందిస్తాయి. తద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ప్రజల జీవన నాణ్యతకు మద్దతునిస్తాయి.

# రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**తెలంగాణ :** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా రాగల మూడు రోజుల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది. ఈదురు గాలులతో పిడుగులు పడే ప్రమాదం ఉంది. ఈ వర్షాలు ఖరీఫ్ సాగుకు అనుకూలంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రైతులు సాగుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న తీవ్రమైన ఉక్కపోత, వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వాతావరణ మార్పులు వేసవి తాపం నుండి ఉపశమనం కల్పించడమే కాకుండా, ఖరీఫ్ సీజన్ సాగు పనులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయని ఆశిస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ ఉపరితల ఆవర్తనం క్రమంగా బలపడుతూ, రాష్ట్ర వాతావరణంలో గణనీయమైన మార్పులకు కారణం కానుంది. దీని ప్రభావంతో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్ వంటి పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అంటే.. ఈ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిడుగుపాటు ప్రమాదాలపై ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో, ఎత్తైన చెట్ల కింద ఉండరాదని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వర్షాలు రైతన్నలకు శుభసూచకంగా మారనున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు వర్షాలు కురవడం వల్ల భూమి సాగుకు సిద్ధమవుతుంది, విత్తన శుద్ధి, ఎరువుల నిల్వ వంటి పనులు సకాలంలో ప్రారంభించడానికి వీలవుతుంది. వ్యవసాయ నిపుణులు



రైతులను తమ సాగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే.. భారీ వర్షాల కారణంగా కొన్ని లోతట్టు ప్రాంతాల్లో జలమయమయ్యే ప్రమాదం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థలు సరిగా లేని చోట్ల నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. పశువులకు, ఇతర పెంపుడు జంతువులకు కూడా తగిన రక్షణ కల్పించాలని సూచించారు. ఈ అకాల వర్షాలు రుతుపవనాల రాకకు ముందు సూచికగా భావిస్తున్నారు. తెలంగాణకు వ్యవసాయ రంగం వెన్నెముక కాబట్టి, సకాలంలో, సరిపడా వర్షాలు కురవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకం. మెరుగైన వర్షపాతం పంట దిగుబడులను పెంచి, రైతుల ఆదాయాన్ని స్థిరీకరిస్తుంది. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. వాతావరణ మార్పులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు.

# ఓ రాయలసీమ ప్రజాప్రతినిధుల్లారా మేల్కొండి

**పులివెందుల జూన్ 25 (ఆకాంక్ష ):** రాయలసీమ రైతాంగ ఆకలి కేకలు ఇంకా ఎన్నాళ్లు సీమ ప్రజలను దోపిడీకి గురిచేసి మీరు మాత్రం దొరల్లా తిరుగుతూ పబ్బం గడుపుకుంటున్న ఓ ప్రజా ప్రతినిధుల్లారా ఇకనైనా మేలుకోవాలని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి హెచ్చరించారు. రాయలసీమ రైతాంగాన్ని వేధింపులకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపైనే ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది ప్రజాప్రతినిధులు మారిన ఎంతమంది ముఖ్యమంత్రులు మారినా, ఎంతమంది రాష్ట్రపతులు మారినా ప్రధాన మంత్రులు మారినా మా రాయలసీమ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కడుపునిండా రైతుకు తిండి లేదు కరువు కాటకాలతో నిరంతరం పోటీ పడుతూనే ఉన్నాడని తెలిపారు. ఒకపక్క పిల్లల చదువులు మరోపక్క ఆడపిల్లల పెళ్లిళ్లు ఆరోగ్య సమస్యలు మొదలైన అనేక సమస్యలు రాయలసీమ రైతులను వెంటాడుతున్నాయన్నారు. నిత్యవసర వస్తువులు రోజురోజుకు పెరుగుతుంటే రైతు పండించి అమ్మే ధాన్యాలు పండ్లు కూరగాయలు గిట్టుబాటు ధర లేక దళారులను మధ్యలో ఇరుక్కుపోయి పెట్టిన పెట్టుబడి కూడా రాక అల్లాడిపోతున్న రైతాంగాన్ని ఎవరు పట్టించుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు అడ్రస్ లేకుండా పోయారన్నారు. ఉన్నవారు ముఖం చాటేసి మాకెందుకులే మేము దండిగా సంపాదించుకుంటున్నామంటూ నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారన్నారు. ఇది మంచిది కాదు ఏదో ఒక రోజు రైతాంగ పోరాటం మొదలై మీ తాట తీసే కాలం దాపురిస్తుందని మరోమారు హెచ్చరించారు. మీరిచ్చే రైతు భరోసాలు, మీరు ఇచ్చే అన్నదాత సుఖీభవలు ఏ పార్టీకి సరిపోతాయి ఎంగిలి మెతుకులు విదిలిస్తున్నారని తెలిపారు. చివరగా కరువు కాటకాలకు నిలయమైన అనంతపురంలో జూలై 13న జరిగే మన పార్టీ లను సమావేశాలకు తరలి రావాలని మనకు జరిగిన అన్యాయాలు అక్రమాలను ప్రశ్నించడానికి మనకు న్యాయం జరగడానికి గొంతు పొలికేక వేయడానికి, ఆ కేకలు ఢిల్లీకి, రాష్ట్ర ప్రభుత్వానికి వినపడడానికి తరలి రండి సాధించుకుందాం రాష్ట్రాన్ని సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.



# తెలంగాణ రైజింగ్-2047పై.. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ప్రశంస



**తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 'తెలంగాణ రైజింగ్ - 2047' దార్శనికతకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. యూకే మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ఈ విజన్‌ను ప్రశంసిస్తూ రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్రణాళికపై టోనీ బ్లెయిర్ ప్రశంసలు కురిపించారు. దీని రూపకల్పనకు టీబీఐజీసీ సహకారం అందించనుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును సరికొత్త పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 'తెలంగాణ రైజింగ్ %-% 2047' దార్శనికతకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ అద్భుతమైన లక్ష్యాలు, ప్రణాళికలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ప్రశంసిస్తూ, యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక లేఖ రాశారు. ఇది తెలంగాణ ప్రభుత్వం దూరదృష్టితో కూడిన పాలనకు, రాష్ట్ర అభివృద్ధి సంకల్పానికి ఒక బలమైన సంకేతం. ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టోనీ బ్లెయిర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలోనే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ గురించి.. దానిలో పొందుపరిచిన కీలక అంశాల గురించి రేవంత్ రెడ్డి సమగ్రంగా వివరించారు. ఈ దార్శనికత ప్రధానంగా 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేవలం ఆర్థిక వృద్ధిని మాత్రమే కాకుండా, పెట్టుబడులను విరివిగా ఆకర్షించడం, వ్యవసాయ రంగంలో రైతులకు, సామాజిక పురోగతిలో మహిళలకు, భవిష్యత్తుకు మార్గదర్శకులైన యువతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సమ్మిళిత అభివృద్ధిని సాధించాలనే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ విజన్ డాక్యుమెంట్, మౌలిక సదుపాయాల కల్పన, అత్యాధునిక ఐటీ రంగ అభివృద్ధి, ఇతర కీలక రంగాలలో నిర్దేశించుకున్న లక్ష్యాలను, వాటిని సాధించుకునే స్పష్టమైన వ్యూహాలను వివరిస్తుంది. ఇది పర్యావరణ పరిరక్షణ, సుస్థిరాభివృద్ధికి కట్టుబడి ఉండాలని కూడా సూచిస్తుంది. ఈ కీలక భేటీ సందర్భంగానే, తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు సంబంధించి టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ (టీబీఐజీసీ) సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఒక 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' (అంగీకార పత్రం) చేసుకుంది. ఇది తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలకు అంతర్జాతీయ స్థాయి నిపుణుల సహకారాన్ని పొందడానికి మార్గం సుగమం చేస్తుంది. టీబీఐజీసీ ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలకు, సంస్థలకు మెరుగైన పాలనా విధానాలను రూపొందించడంలో, ఆధునిక సవాళ్లను ఎదుర్కోవడంలో నిపుణుల సహాయాన్ని అందిస్తుంది. తద్వారా రాసిన లేఖలో, తెలంగాణ విజన్‌లోని స్పష్టత, నిర్దేశించుకున్న లక్ష్యాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయంటూ టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ దార్శనికతకు అనుగుణంగా లక్ష్యాల సాధనకు భారతదేశంలోని టీబీఐజీసీ ప్రతినిధులు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తారని ఆయన తెలిపారు. రి కార్యాచరణపై ఏవైనా సందేహాలుంటే తెలంగాణ అధికారులు టీబీఐజీసీ భారత ప్రతినిధిని సంప్రదించవచ్చని ఆ లేఖలో టోనీ బ్లెయిర్ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ %-% 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు కూడా ఆయన వెల్లడించారు. ఈ అంతర్జాతీయ సహకారం, తెలంగాణను దేశంలోనే కాకుండా, ప్రపంచ పటంలో ఒక ఆదర్శవంతమైన, ప్రగతిశీల రాష్ట్రంగా నిలపడానికి దోహదపడుతుంది.

# ఎట్టకేలకు ఉద్యోగులకు శుభవార్త చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. వెంటనే అమల్లోకి



**తెలంగాణ :** తెలంగాణ నీటిపారుదల శాఖ ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు తక్షణమే పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఇది ఉద్యోగులకు న్యాయం చేస్తుందని, పనితీరు మెరుగుపడుతుందని ఆయన అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును అడ్డుకోవడానికి ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులను వేగవంతం చేయాలని, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు పనుల కోసం అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని నీటిపారుదల శాఖ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, బదిలీల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ చర్య ఉద్యోగులకు న్యాయం చేయడమే కాకుండా, శాఖలో నూతన ఉత్తేజాన్ని నింపుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. దీనివల్ల వారి పనితీరుపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. జలసౌధలో ఉన్నత స్థాయి నీటిపారుదల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. పదోన్నతులు, బదిలీలు సకాలంలో జరగకపోవడం వల్ల ఉద్యోగులు వృత్తిపరంగా, వ్యక్తిగతంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ సమస్యలను గుర్తించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పెండింగ్‌లో ఉన్న అన్ని పదోన్నతులు, బదిలీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేస్తామని అధికారులకు స్పష్టం చేశారు. పదోన్నతులు రావడం వల్ల ఉద్యోగులు ఉన్నత బాధ్యతలు స్వీకరించి, మరింత ఉత్సాహంగా పని చేసేందుకు అవకాశం లభిస్తుంది. బదిలీలు ఉద్యోగులకు కుటుంబాలకు దగ్గరగా ఉండేందుకు లేదా నచ్చిన ప్రాంతాల్లో పని చేసేందుకు అవకాశం కల్పిస్తాయి. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలతో పాటు, తెలంగాణ రాష్ట్ర జల వనరుల నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై కూడా మంత్రి సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆపడానికి చట్టపరమైన చర్యలతో ముందుకు సాగాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు చట్టవిరుద్ధమని, రాష్ట్ర ప్రయోజనాలకు హానికరం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టును సవాల్ చేయడానికి ఒక పటిష్టమైన చట్టపరమైన రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా.. తెలంగాణ నీటిపారుదల పనుల కోసం ఆర్మీ టన్నెల్ నిపుణులను నియమించనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) సిఫార్సుల అమల్లో ఆలస్యం తగదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర జలసంఘం మార్గదర్శకాల మేరకు మరమ్మతులు వేగవంతం చేయాలని, పనుల పురోగతి నివేదికలను వారానికోసారి అందించాలని ఆదేశించారు. సింగూర్ కెనాల్‌తో సహా ఇతర ప్రధాన పనుల స్థితిని కూడా మంత్రి సమీక్షించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టుపై ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలతో సహా అనేక ఏజెన్సీల నుండి ప్రతిపాదనలు కోరినట్లు అధికారులు మంత్రికి తెలియజేశారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని, లైడార్ సర్వే నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## వారికి శుభవార్త.. 7 రోజులకు రూ.1.5 లక్షలు ఇస్తామన్న తెలంగాణ ప్రభుత్వం..



**తెలంగాణ :** తెలంగాణలో రోడ్డు ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రమాదం జరిగిన వారం రోజుల్లోపు రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందించనున్నారు. ఆయుష్మాన్ భారత్ కింద నమోదైన ఆసుపత్రుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించి.. ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలవడానికి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రోడ్డు ప్రమాదం జరిగిన వారంలోపు, బాధితులకు రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్సను అందించనున్నట్లు ప్రకటించింది. ఈ పథకం ద్వారా.. ఆకస్మిక ప్రమాదాల బారిన పడి తీవ్ర గాయాల పాలైన వారికి తక్షణ వైద్య సహాయం అందించి, వారి ఆర్థిక భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ చర్య చేపట్టింది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు నగదు రహిత చికిత్స అమలుపై హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో కలిసి రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు నగదు రహిత చికిత్స అమలు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. దీనికి సంబంధించిన కీలక నిర్ణయాలను ప్రకటించారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు స్పందించి, ప్రమాద వివరాలు, క్షతగాత్రుల వివరాలను ఈ-దార్ (%జు-ణూా= -జుశ్రీవష్తీశీఅఱఎ ఐమ్ఖుఅశ్రీవస ూాఎఎఱనవత్ =వజూశీతీ%) పోర్టల్‌లో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగానే బాధితుల చికిత్స ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. ఈ-దార్ వ్యవస్థ, ప్రమాద వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి.. వాటిని సంబంధిత శాఖలకు త్వరితగతిన చేరవేయడానికి ఉపయోగపడుతుంది. తద్వారా వైద్య సహాయం వేగంగా అందించబడుతుంది. జిమ్‌కి వెళ్లకుండానే 30 కిలోలు తగ్గిన యువతి, ముఖంపై అయితే.. ఈ పథకం ఆయుష్మాన్ భారత్ కింద నమోదైన ఆసుపత్రుల్లో మాత్రమే వర్తిస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశవ్యాప్తంగా అర్హులైన పౌరులకు ఆరోగ్య బీమాను అందిస్తుంది. దీని ద్వారా అనుసంధానించబడిన ఆసుపత్రులలో ఉచిత చికిత్స పొందే అవకాశం ఉంటుంది. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి, రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్సపై తీసుకుంటున్న శ్రద్ధకు కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరువవుతాయి. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వేలాది మంది తీవ్ర గాయాల పాలవుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు, బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించడం, వారికి ఆర్థిక భారం పడకుండా చూడటం అత్యవసరం. రూ. 1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించడం వల్ల అనేకమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. ఇది ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స పొందే అవకాశాన్ని కల్పిస్తుంది. వారి ప్రాణాలను కాపాడుతుంది. ఈ పథకంతో పాటు.. రోడ్డు భద్రతా నియమాలను కఠినంగా అమలు చేయడం, డ్రైవర్లలో అవగాహన పెంచడం, రోడ్డు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటివి కూడా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పథకం విజయవంతంగా అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం రోడ్డు ప్రమాద బాధితులకు ఒక ఆదర్శవంతమైన నమూనాగా నిలుస్తుంది.

## మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం



హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం ( ఓరియంటేషన్ ప్రోగ్రాం )ను సెర్ప్, వి-హబ్, డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు...మాట్లాడుతూ ప్రతి ఇంటిలోఒక మహిళ ప్రాథమికంగా చిన్న పారిశ్రామికవేత్తగా అంచెలంచలుగా ఎదగడానికి ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. ఆలోచన, ఉత్సాహం ఉంటే సరిపోదని దానికి ఎంతోమంది సహకారం అవసరమని అన్నారు. ఒకరోజు పేపర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా, కోటీశ్వరులను చేయాలనే వివరాలతో కూడిన వార్తను తాను చదివిన తర్వాత పరకాల నియోజకవర్గంలోని మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలని బలమైన సంకల్పం తనలో కలిగిందన్నారు.

## ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ జాతర మహా ఘనంగా జరుపుకున్నారు.



ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలో భాగంగా ఈ సంవత్సరం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని రాజిపేట లో ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా అమ్మవారిని దర్శించుకున్నారు కోరిముక్కితే కొంగుబంగారంగా నిలిచే పెద్దమ్మ తల్లి బోనాల జాతర కు ప్రతి ఇంటి నుండి పెద్దమ్మతల్లి బోనాన్ని తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంగ సమర్పించడం ఆనవాయితీ. కోలాటాలు డప్పు చప్పులు డీజే పాటు శివసత్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ప్రతి ఇంటి నుండి భువనాన్ని డీజే తప్పులతో తీసుకువెళ్లి నైవేద్యాన్ని సమర్పిస్తారు

## (డ్రగ్స్ )మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు




తేది :25.06.2025 దామెర మండలం ల్యాదల్ల గ్రామంలోని వికాస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు దామెర %బా×% కొంక అశోక్ గారు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారి సూచనల మేరకు (డ్రగ్స్ )మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం డ్రగ్స్ రహిత రాష్ట్రం కావాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఎలాంటి చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా ఉండి డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చాడు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం కొరకు వారికి డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను అందించాడు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎండీ అక్బర్, స్కూల్ టీచర్స్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం - బనకచర్ల రాష్ట్రానికి గుదిబండ

**పులివెందుల జూన్ 25 (ఆకాంక్ష ):** రాష్ట్రంలో నూతనంగా చేపట్టనున్న పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ గుది బండ కానుందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ముందుకే పోవాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి చెబుతున్నట్లు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కాదని అది గుదిబండ అవుతుందన్నారు.. దీని అంచనా విలువ రూ. 81900 కోట్లు. ఇందులో సింహ బాగం అప్పు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల కుప్ప అయిందన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రం శాస్వతంగా అప్పుల ఊబిలో కూరుకుపోతుందన్నారు. తెలంగాణకు కాళేశ్వరం గుదిబండ అయినట్లు ఆంధ్రప్రదేశ్ కు పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు గుది బండ అవుతుందన్నారు.. తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండ తదితర నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు నిధుల కొరత వల్ల నత్తనడకన సాగుతున్నాయని. వీటికి నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గండికోట రిజర్వాయర్ కింద 22 గ్రామాలు ముంపునకు గురి అయ్యాయని. ఆ గ్రామాల ప్రజలు పునరావాస కాలనీలలో నివాసం ఉంటున్నారు. కానీ అక్కడ రోడ్లు, డ్రైనేజీ, పాఠశాలలు తదితర మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటి మీద శ్రద్ధ పెట్టాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాజదాని కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద 50 వేల ఎకరాలు ఉందని. ఇది చాలక ఇంకా 44 వేల ఎకరాల భూమిని సమీకరించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించడం శోచనీయం అని తులసి రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా చేస్తున్నదా లేక రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదా అని తులసి రెడ్డి ప్రశ్నించారు.